సాగర్ బోర్ వెల్స్

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU

We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu


అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 167, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 శనివారం, 02-12-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015


## సెకండ్ ఏ ఎన్ ఎమ్ లను రెగ్యులర్ చేయాలి

- వైద్య ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నివాస్ కు వినతి

**రాజధాని వార్తలు,** మంగళగిరి: రాష్ట్రంలో పనిచేస్తున్న సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని కోరుతూ, నగరంలోని ఏపీఐఏసి భవనంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నివాస్ ను కలిసి సెకండ్ ఏఎన్ఎం ఏపీ స్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉ న్న సమయంలో2007,2008,2009 సంవత్సరాలలో కాంట్రాక్టు పద్ధతిలో ఏఎన్ఎంలుగా విధుల్లో చేరామని చెప్పారు.

తమ సొంత మండలాలలో నిర్దేశించిన సబ్ సెంటర్లలో గత 16 సంవత్సరాలుగా తక్కువ వేతనాలకు పని చేస్తున్నామని వారు తెలిపారు. కోవిడ్ సమయంలో ఎందరో సెకండ్ ఏ ఎన్ ఎమ్ లు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయారని అయినప్పటికీ వారి కుటుంబాలకు తగిన పారితోషం కూడా అందించలేదని వారు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సెకండ్ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేస్తానని గతంలో హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఆయా పరిస్థితుల నేపథ్యంలో సెకండ్ ఏ ఎన్ ఎమ్ లను రెగ్యులర్ చేసి తమ జీవితాల్లో వెలుగులు నింపాలని నివాస్ ను కోరారు.


RAJADHANIVARTALU.COM
9440662699


# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్యానికి ఆర్థిక సహాయం

- ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆర్థిక సహాయాన్ని అందచేసిన జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్



నంద్యాల: అవుకు మండలం మెట్టుపల్లె సమీపంలో అవుకు రెండో టన్నెల్ జాతికి అంకితం చేసి పైలాన్ ను ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హాజరైన సందర్భంగా.... తన మంచి మనసును మరోసారి చాటుకున్నారు.

అనంతపురం జిల్లా నార్పల మండలం బొమ్మకుంట గ్రామ నివాసితుడు నారా పుల్లారెడ్డి తనకు53 సంవత్సరాలని...ఒక కిడ్నీ మాత్రమే ఉ ందని... అది కూడా చెడిపోయిందని తీవ్ర నొప్పులతో బాధపడుతున్నానని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా... ముఖ్యమంత్రి వెంటనే స్పందించి, వ్యాధి చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన ఆర్థిక మరియు ఇతర సహాయాలను అందించాలని కలెక్టర్ ని ఆదేశించారు.

అలాగే అవుకు మండలం గోకులదిన్నె గ్రామ నివాసితుడు గంగే గుర్రప్ప తన కుమార్తె హర్షిత 16 నెలల పాపని... చిన్న వయసులోనే తన కుమార్తె గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోందని వ్యాధి చికిత్సకు తగిన ఆర్థిక స్తోమత తమ వద్ద లేదని, ముఖ్యమంత్రి గారు సహాయం చేయాలని కోరగా... ముఖ్యమంత్రి వెంటనే స్పందించి వ్యాధి చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా తగిన ఆర్థిక సహాయం అందించాలని కలెక్టర్ ని ఆదేశించారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ నార్పల మండలం బొమ్మకుంట గ్రామ నివాసితుడు నారా పుల్లారెడ్డి కిడ్నీ చికిత్స కు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 5 లక్షల రూపాయల చెక్కును అందజేశారు.

అలాగే అవుకు మండలం గోకులదిన్నె గ్రామానికి చెందిన గంగే గుర్రప్ప కుమార్తె హర్షిత 16 నెలల పాప గుండె సంబంధిత వ్యాధి చికిత్సకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్ష రూపాయల చెక్కును తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డిలు అందజేశారు

ముఖ్యమంత్రి అంద చేసిన సహాయానికి ముఖ్యమంత్రికి మరియు జిల్లా కలెక్టర్ కి వ్యాధిగ్రస్త కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


2 bedroom 2bath Apartments for sale

Attractive Very attractive price
Location: Mangalagiri, AP
Call - 9440662699


## ఎన్నికల్లో- నేరచరిత్ర కలిగిన అభ్యర్థులు..

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ప్రస్తుతం దేశ వ్యాప్తంగా జరుగుతున్న 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో చాలా మంది నేరచరిత్ర కలిగిన వాళ్లున్నారు. దీనిపై సరైన సమాచారాన్ని నేషనల్ ఎలక్షన్ వాచ్ అండ్ అసోసియేషన్ ఆఫ్ డెమోక్రటిక్ రిఫార్మ్స్(ADR) వెల్లడించింది. మొత్తం 8,051 మంది అభ్యర్థులు పోటీ చేస్తుంటే వారిలో 1,452 మందిపై క్రిమినల్ కేసులున్నాయి. మరో 959 మంది తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారని ఏడీఆర్ ఓ నివేదికను విడుదల చేసింది.

నవంబర్ 30న జరుగుతున్నఎన్నికల్లో తెలంగాణతో పాటు మిజోరం, ఛత్తీస్ గడ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో పోటీ చేస్తున్న 8,051 మంది అభ్యర్థుల ఎన్నికల అఫిడవిట్లను పరిశీలించిన ఏడీఆర్ వారిలో 1,452 నేరచరితులు ఉన్నట్లుగా పేర్కొంది. పోటీ చేస్తున్న 8,051 మందిలో 2,117 మంది నేషనల్ పార్టీల అభ్యర్థులున్నారు. 2,051 ప్రాంతీయ పార్టీలకు చెందిన వారున్నారు. గుర్తింపు లేని పార్టీలకు చెందిన 537మంది పోటీలో ఉన్నారు. వీళ్లతో పాటు స్వతంత్రులుగా మరో 3,346 మంది అభ్యర్థులున్నట్లుగా నివేదికలో పేర్కొంది. ఏడీఆర్ నివేదిక ప్రకారం 8,051 మంది అభ్యర్థులను విశ్లేషిస్తే వారిలో 1,452 అభ్యర్థుల అఫిడవిట్ లో క్రిమినల్ కేసులు ఉన్నట్లుగా పేర్కొనడం జరిగింది.మరో 959 మంది అభ్యర్థులపై తీవ్రమైన క్రిమినల్ కేసులు ఉన్నాయి.

5 రాష్ట్రాల్లో 22మంది అభ్యర్థులపై హత్య కేసులుండగా, మరో 82మందిపై మర్డర్ అటెంప్ట్ కేసులున్నాయి. 107మందిపై మహిళలపై నేరాలకు పాల్పడినట్లుగా కేసులున్నాయని ఏడీఆర్ నివేదికలో పేర్కొనగా, ఐదుగురు అభ్యర్థులు అత్యాచార కేసుల్లో ఉన్నారన్నారు.

# County GOP Treasurer

# Raju Chinthala - enters 5th Congressional District race

**Rajadhani Vartalu Internet desk:** Longtime business and community leader Raju Chinthala has officially announced he is running for Congress in Indiana's 5th District, stating that he is entering the campaign because of his professional experience and his vision both for Indiana and America.



"I've been a proud Hoosier since 1996," Chinthala said. "My experience in Indiana has been varied and successful and helped me to understand this community and its great people. I've been a speech-language pathologist, helping thousands through their difficulties. As a businessman, I've managed various enterprises, helped create better health care, and been a key player in acquiring investments in our state and our country totaling more than $500 million."

As Senior Advisor for India at the Indiana Economic Development Corporation, Chinthala has cultivated relationships that resulted in thousands of jobs. As Founder and President of the Indiana India Business Council, he has helped build an economic bridge between Indiana and India.

In recognition of his achievements, Chinthala has been honored by President Biden with the Presidential Lifetime Achievement Award in 2022 and has received the Sagamore of the Wabash Award from both Governor Pence and Governor Holcomb.

"I'm driven by my firm belief that the Constitution should be honored, valued, and upheld. That leaders should serve people, not special interests. That families should be free from government intrusion. And that government should be smaller, smarter, and more efficient," Chinthala said. "Our military must be strong. Veterans should have the best care and opportunities. Our culture should respect and protect life. And America should be energy independent."

Chinthala lives in Carmel with his wife Dr. Prasanna Chinthala, their son Anoop, and their dog Snowball. He currently serves in a wide range of civic organizations and is the Treasurer of the Hamilton County Republican Party.

రాజధాని వార్తలు ఇంటర్నెట్ డెస్క్: దీర్ఘకాల వ్యాపారలు, కమ్యూనిటీ సర్వీస్ చెసిన రాజు చింతల తాను ఇండియానా లోని 5వ జిల్లాలో కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్నానని అధికారికంగా ప్రకటించారు. తన వృత్తిపరమైన అనుభవం, ఇండియానా , అమెరికాలో తనకున్న అనుభవమ్‌తో తను గెలవగలనని ధీమా వ్యక్తం చేశారు.


RAJADHANIVARTALU.COM


# క్యాంపు రాజకీయాలు...


- క్యాంపు రాజకీయాలు నడుపుతున్న కాంగ్రెస్





రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో చెదరుమదరు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. ఎన్నికలు ఓటింగ్ 5 గంటలకు పూర్తవ్వగానె ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు 5:30 గంటలకు వెలువడ్డాయి. అయితే ఎగ్జిట్ పోల్స్ అన్నీ కాంగ్రెస్ పార్టీకే అనుకూలంగా వచ్చాయి. కొన్ని సర్వేలు హంగ్ వస్తుందని అంచనా వేశాయి. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో కాంగ్రెస్ పార్టీ అలర్ట్ అయ్యింది. విజయవకాశాలు ఎక్కువగా ఉ న్నఅభ్యర్థుల్ని కాంగ్రెస్ గుర్తించే పనిలో ఉంది. వారు ఇతర పార్టీలకు వెళ్లకుండా%ొా% తమ తమ అధీనంలో తీసుకునేందుకు ప్రయత్నాలు ప్రారంభించారని సమాచారం. ఇప్పటికే 55 మందిని గుర్తించి, కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన కర్ణాటకాకు తరలించే పనిలో ఉందని తెలుస్తోంది.

శుక్రవారం (రేపు) మధ్యాహ్నం నుంచి సగం మంది ఎమ్మెల్యేలు కర్ణాటకకు వెళ్లేందుకు సుముఖత వ్యక్తం చేసిటన్లు సమాచారం. ఈ లాబీ కర్ణాటక ఉపముఖ్యమంత్రి శివకుమార్ ఈ లాబీని పకడ్బందీగా నడుపుతున్నట్లు తెలుస్తోంది.

## నా "బదర్ (అబాబీలు, నూతన కవితా ప్రక్రియ)పుస్తకాన్ని కన్నడంలో, ఆంగ్లంలోకి అనువదించి పుస్తకాలుగా ప్రచురించిన ప్రముఖ కన్నడ కవులు ధనపాల నాగరాజప్ప, రామలింగెగౌడ గార్లకు ధన్యవాదాలు...కవి కరీముల్లా, వినుకొండ





# రాజధాని వార్తలు

## విద్య ప్రాముఖ్యత - చదువుకోవాలా ! వద్దా !

1) విద్య అనేది జ్ఞానం నైపుణ్యాలను నేర్చుకోవడంలో సహాయపడే ప్రక్రియ

2) విద్య సమాజం యొక్క ఆలోచనలను మెరుగుపరుస్తుంది ఇంకా సాంఘిక దురాచారాలను నిర్మూలించడానికి సహాయపడుతుంది.

3) ఇది సమాజంలోని అసమానతలతో పోరాడడం ద్వారా దేశం యొక్క ఏకరీతి అభివృద్ధికి సహాయపడుతుంది.

4) బోధన, శిక్షణ , పరిశోధన కార్యకలాపాలు మొదలైన వివిధ పద్ధతుల ద్వారా మనం విద్యను పొందవచ్చు.

5) కథ చెప్పడం అనేది ఒక తరం నుండి మరొక తరానికి జ్ఞానాన్ని అందించడానికి సహాయపడే విద్యా విధానం.

6) గురుకులం అనేది ప్రాచీన భారతదేశంలోని విద్యావిధానం, విద్యార్థులు గురువుల వద్ద నివసించడం ద్వారా నేర్చుకునేవారు.

7) విద్యా హక్కు చట్టం విద్యను ప్రతి బిడ్డ ప్రాథమిక హక్కుగా చేస్తుంది.

8) విద్య జీవనోపాధిని సంపాదించడానికి , మన ప్రాథమిక హక్కుల కోసం పోరాడటానికి సహాయపడుతుంది.

9) ధనిక ,పేదల మధ్య అంతరాన్ని తగ్గించడానికి విద్య సహాయపడుతుంది.

10) ఆదాయాన్ని పెంచడం , పేదరికాన్ని తగ్గించడం ద్వారా ఆర్థికాభివృద్ధిలో విద్య కూడా కీలక పాత్ర పోషిస్తుంది.

11) విద్య జ్ఞానాన్ని అందించడానికి, తార్కిక వైఖరిని పెంపొందించడానికి, వ్యక్తి సామర్థ్యాన్ని పెంపొందించడానికి సహాయపడుతుంది.

12) విద్యావంతులైన పౌరులు ఉన్న దేశం ఎల్లప్పుడూ తార్కిక ఆలోచన ,అభిప్రాయాలు కలిగిన వ్యక్తులను కలిగి ఉంటుంది.

13) ప్రజాస్వామ్య దేశాలలో, సరైన ప్రభుత్వాన్ని ఎన్నుకోవడంలో విద్య కీలక పాత్ర పోషిస్తుంది.

14) విద్య ఒక వ్యక్తి యొక్క భౌతిక, సామాజిక, మానసిక ,ఆధ్యాత్మిక అభివృద్ధికి సహాయపడుతుంది.

15) ఇది ఒక వ్యక్తి యొక్క సామాజిక ,నైతిక విలువలను కూడా మెరుగుపరుస్తుంది ఇంకా అతనిని మరింత సున్నితత్వం, సహనం, సహాయకారిగా మరియు సానుభూతి కలిగిస్తుంది.

16) ఇది కఠినమైన అభ్యాసం , అభివృద్ధి ద్వారా ఒక వ్యక్తి యొక్క ప్రవర్తనను సవరించి, మెరుగుపరుస్తుంది.

17) విద్య పేదరికాన్ని నిర్మూలించడంలో , సమాజంలో సమానత్వం తీసుకురావడంలో సహాయపడుతుంది.

18) ఇది ఒక దేశ పౌరుల నిర్ణయాధికార సామర్థ్యాలకు మేధోపరమైన ఛానెల్‌ని అందించే మార్గం.

19) కళలు, సైన్స్, టెక్నాలజీ తదితర రంగాల్లో అభివృద్ధి కేవలం విద్య వల్లనే సాధ్యం.

20) విద్య పిల్లలను భవిష్యత్తు కోసం సిద్ధం చేస్తుంది, తద్వారా వారు అభివృద్ధికి దోహదపడతారు.

## డాక్టర్ బాబు జగజీవన్ రామ్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్...



● ప్రారంభోత్సవానికి సిద్ధమైన డాక్టర్ బాబు జగజీవన్ రామ్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్...

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి, బాపూజీ నగర్ లో రేపు అనగా డిసెంబరు 1వ తేదీ సాయంత్రం 4.00 గంటలకు ఆళ్ల అయోధ్యారామి రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న డాక్టర్ బాబు జగజీవన్ రామ్ మున్సిపల్ కమ్యూనిటీ హాల్.

సుమారు 1 కోటి 50 లక్షల రూపాయల కార్పొరేషన్ సాధారణ నిధులతో ఈ కమ్యూనిటీ హాల్ నిర్మించడం జరిగింది.

ప్రారంభోత్సవానికి సిద్ధం చేసిన కమ్యూనిటీ హాల్ను పరిశీలించిన ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఎమ్మెల్యే ఆర్కే.

పారంభోత్సవానికి చేస్తున్న ఏర్పాట్లను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పరిశీలించి కార్పొరేషన్ అధికారులకు పలు సూచనలు చేశారు.

rajadhanivartalu.com




## దిక్కు తోచని తెలుగుదేశం-చంద్రబాబు గ్యాంగ్ లో కంగారు

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 99.5 శాతం నెరవేర్చి, అన్ని వర్గాల ప్రజల అవసరాలు, ఆకాంక్షల మేరకు ప్రభుత్వ పథకాలను సంతృప్తి స్థాయిలో, 87 శాతం కుటుంబాలకు అమలు జరిపి, వారి నమ్మకాన్ని,విశ్వాసాన్ని చూరగొన్న ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి రోజురోజుకు ప్రజాధరణ పెరుగుతుండటంతో, తట్టుకోలేని తెలుగుదేశం పార్టీ, దాన్ని దుష్ట చతుష్టయానికి దిక్కుతోచక, బాబు బ్యాచ్ లో కంగారు మొదలైందని, నవరత్నాలు ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

ఒకవైపు యాత్రలు, సభ లంటూ వరుస కార్యక్రమాలతో క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి చొచ్చుకుపోతున్న వైసిపి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు- మరోవైపు ప్రధాన ప్రతిపక్ష నేత చంద్రబాబు స్కిల్ కేసులో జైలుకెళ్ళి, మరో ఎనిమిది అవినీతి కేసుల్ని కోర్టుల్లో ఎదుర్కొంటుంటే, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అయోమయంగా, గందరగోళం లో పడి,దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. తమ అధినేత చంద్రబాబు అవినీతి కుంభకోణాల్లో పీకల్లోతు కూరుకు పోయాడని,ఇకపై పార్టీ పని అయిపోయినట్లేనా?!... అన్న సందేహంతో క్యాడర్ కలత చెందడం చూస్తుంటే, వచ్చే ఎన్నికల్లో వార్ వన్ సైడ్ కావడం ఖాయమైపోయిందని పలువురు రాజనీతిజ్ఞులు భావిస్తున్నారన్నారు.

2014 ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు 650 హామీలు ఇచ్చి, కేవలం ఐదు లక్షల ఓట్ల తేడాతో అధికారంలోకి వచ్చి, తన ఐదేళ్ల పాలనలో ఏ ఒక్క హామీని సరిగా అమలు జరుపలేదన్నారు. 2019 ఎన్నికలకు కేవలం రెండు పేజీల మేనిఫెస్టోను వైఎస్ జగన్ ప్రకటించి, 50 శాతం పైగా ఓట్లు సాధించి, 151 శాసనసభ, 22 లోక్ సభ స్థానాలతో చారిత్రక విజయాన్ని నమోదు చేశారన్నారు. సచివాలయాలు, వాలెంటీర్లు, రైతు భరోసా కేంద్రాలు వంటి వ్యవస్థలతో ప్రభుత్వ పథకాలను ఇంటి వద్దకే చేరుస్తూ,ప్రజల వద్దకే పాలనను దిగ్విజయంగా నిర్వహిస్తున్నారన్నారు.

విద్య, వైద్యం,వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక సంస్కరణలతో, ప్రపంచ ప్రసిద్ధ పథకాలతో, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు బదిలీ చేస్తూ, రూ2.40 లక్షల కోట్లు, నగదు బదిలీయేతర విధానంలో మరో రూ2.30 లక్షల కోట్లు కలిపి లబ్ధిదారులైన పేదలు,బడుగులకు ఇప్పటివరకు రూ 4.70 లక్షల కోట్ల మేర ప్రయోజనం చేకూర్చారన్నారు. నిత్యం జనంతో మమేకమయ్యేలా, సంక్షేమాభివృద్ధి ద్వారా ప్రతి ఇంటికి చేసిన మంచిని చాటి చెప్పడానికి 2022 మే 11న, "గడపగడపకు మన ప్రభుత్వం", ఈ ఏడాది ఏప్రిల్ 7న "జగనన్నే మా భవిష్యత్తు" పేర్లతో చేపట్టిన కార్యక్రమాల ద్వారా, 1.65 కోట్ల కుటుంబాలతో వైసిపి శ్రేణులు కలవగా,అందులో 80 శాతం కుటుంబాలు జగన్ పాలనకు మద్దతుగా "మా నమ్మకం నువ్వే జగన్" అంటూ పీపుల్స్ సర్వేలో తమ అభిప్రాయాల్ని తెలియజేశారన్నారు

గత నెల 26 నుంచి మొదలైన "సామాజిక సాధికార బస్సు యాత్ర" ఓ జైత్రయాత్రలా, పండుగ వాతావరణం లో ఎస్సీ, ఎస్టీ, బీసీ,మైనారిటీ,అగ్రకుల పేదలు అటు యాత్రలోనూ, ఇటు సాయంత్రం జరిగే సభల్లోనూ వేలాదిగా పాల్గొంటూ, తమ కుటుంబాలకు జరిగిన మేలుకు ప్రతిగా, కృతజ్ఞతలు తెలిపేలా ఇప్పటికి 59 నియోజకవర్గాల్లో జయప్రదం చేశారన్నారు.

ఈనెల తొమ్మిది నుంచి" వై ఏపి నీడ్స్ జగన్" కార్యక్రమానికి ఇంటింటా జనం నీరాజనాలు పలుకుతూ, రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లా లంటే, మళ్ళీ" జగనే రావాలి... జగనే కావాలి "అంటూ నినదిస్తున్నారన్నారు.

ఇలా ఇంటింటా జగన్కు జై కొడుతూ... "ప్రభుత్వం వల్ల మా కుటుంబాలకు ఎంతో మేలు జరిగిందని,తప్పకుండా మేమంతా జగన్ వైపేనంటూ, మళ్లీ వైసీపీ ఎన్నికల గుర్తు ఫ్యాన్ పైనే మా ఓట్లు" అంటూ, గొప్ప స్పందన క్షేత్రస్థాయిలో ప్రజలనుంచి వస్తుందన్నారు. దీనితో వచ్చే ఎన్నికల్లో 175 అసెంబ్లీ, 25 లోక్ సభ స్థానాల్లో వైసిపి విజయం సాధించడం ఖాయం కాబోవడంతో, దిక్కుతోచని స్థితిలో టిడిపి పడిపోయిందని, దాని అధినేత చంద్రబాబు గ్యాంగ్ లో కంగారు, కలవరం మొదలయ్యాయని నారాయణమూర్తి ఎద్దేవా చేశారు.

## పలుచోట్ల ఘర్షణలు..

బీఆర్ ఎస్ అభ్యర్థి కుమారుడి కారు ధ్వంసం తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గురువారం ఉదయం 7గంటలకు మొదలైనప్పటికి రాష్ట్రంలోని పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

తాజాగా మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి సునీత లక్ష్మారెడ్డి కొడుకు కారును ధ్వంసం చేసారు. ఈదాడిలో కారు అద్దాలు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఎలాంటి ఘర్షణలు జరగకుండా సునీతలక్ష్మారెడ్డి కుమారుడు శశిధర్ రెడ్డిని అక్కడి నుంచిసురక్షితంగా పంపించారు.

హైదరాబాద్ రాజేంద్రనగర్, యాకుత్ పూరాలో కూడా స్వల్ప ఉద్రిక్త సంఘటనలు చోటు చేసుకున్నాయి. రాజేంద్ర నగర్ లో ఎంఐఎం,కాంగ్రెస్ వర్గీయుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. యాకుత్ పూరాలో ఎంబీటీ ఖలీద్ ఖాన్, ఎంఐఎం నేత యాసిర్ మధ్య స్వల్ప ఘర్షణ జరిగింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్తలానికి చేరుకొని ఇరువర్గాలను చెదరగొట్టారు. ఇద్దర్ని అరెస్ట్ చేశారు.

# మధ్యప్రదేశ్ హస్తానిదే..

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** పీపుల్స్‌పల్స్ - డాటాలోక్ నిర్వహించిన సర్వే ప్రకారం.. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ 117 - 139, బీజేపీ 91-113 , ఇతరులు 0-8 స్థానాలు గెలిచే అవకాశం ఉంది. ఈ సర్వే ప్రకారం 230 స్థానాలున్న రాష్ట్రంలో అధికారానికి కావాల్సిన మెజార్టీ సంఖ్య 116 సీట్లను కాంగ్రెస్ పొందే అవకాశాలున్నాయి. కాంగ్రెస్ పార్టీకి 43.1, బీజేపీకి 38.8, ఇతరులు 18.1 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ - బీజేపీ మధ్య ఓట్ల వ్యత్యాసం 4.3 శాతం ఉంది. రాష్ట్రంలో ఎన్నికలు కాంగ్రెస్, బీజేపీ మధ్య పోటీ హెూరాహెూరీగా జరగగా కాంగ్రెస్ బీజేపీపై ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. బుందేల్‌ఖండ్, మహాకౌషల్, వింధ్యా మూడు ప్రాంతాలు బీజేపీకి అనుకూలంగా వున్నాయి.

చంబల్, ఉత్తర మాల్వా, మాల్వా-తిమార్-నిమార్ మూడు ప్రాంతాలు కాంగ్రెస్‌కు అనుకూలంగా వున్నాయని పీపుల్స్‌పల్స్ - డాటాలోక్ పేర్కొంది. మధ్య భారత్ ప్రాంతంలో రెండు పార్టీలు పోటాపోటీగా తలపడ్డాయి. ఈ ప్రాంతాలలోని ఓటింగ్ సరళిని పరిశీలిస్తే కాంగ్రెస్ 79-97 శాతం ఓట్లు సాధించవచ్చు సర్వే చెబుతుంది. 8 స్థానాలు పొందే అవకాశమున్న ఇండిపెండెంట్లు, బీఎస్పీ, ఎస్పీ పార్టీలు ఓట్ల శాతాన్ని అధికంగా పొందవచ్చని తెలుస్తుంది. మహిళా ఓటర్లు కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు సమాన స్థాయిలో ప్రాధన్యతివ్వగా, పురుషులు మాత్రం బీజేపీ కంటే కాంగ్రెస్‌కు ప్రాధన్యతిచ్చారు.

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 18 శాతమున్న అగ్రవర్ణాల ఓటర్ల సరళిని పరిశీలిస్తే వారు కాంగ్రెస్ కంటే బీజేపీకి 3.8 శాతం ఎక్కువ అనుకూలంగా ఉన్నారని పీపుల్స్‌పల్స్ - డాటాలోక్ సర్వేలో తేలింది. ఓబీసీలలో రెండు పార్టీలకు ప్రాధాన్యత లభించింది. అయితే ఎస్సీ, ఎస్టీలలో కాంగ్రెస్‌కు లభించిన భారీ ఆధిక్యత ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశాలున్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా 2023 నవంబర్ 18 నుండి 26 వరకు సర్వే నిర్వహించామని పీపుల్స్‌పల్స్ - డాటాలోక్ పేర్కొంది. ఈ సర్వేలో రాష్ట్రంలోని ఏడు ప్రాంతాలలోని 58 నియోజకవర్గాల్లో శాస్త్రీయమైన ప్రశ్నావళి ద్వారా 5195 మంది ఓటర్లను ముఖాముఖిగా కలుసుకొని శాంపిల్స్ సేకరించారు.

# రాష్ట్ర ఎన్నికల కమిషనర్ని కలిసిన అనంతరం...

- **ఓట్ల అక్రమాలపై టీడీపీ ఇచ్చిన ఫిర్యాదులపై రాష్ట్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకుంటే, త్వరలో ఏపీకి రానున్న కేంద్ర ఎన్నికల బృందానికి ఫిర్యాదు చేస్తాం**
- **ఏపీఎన్నికల కమిషనర్ ముఖేశ్ కుమార్ మీనాను కలిసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, ఇతర నేతలు**
- **వైసీపీ కుట్రపూరితంగా, పథకం ప్రకారం తొలగిస్తున్న అర్హుల ఓట్లు, దొంగఓట్ల నమోదుపై చర్యలు తీసుకోవాలని కమిషనర్ని కోరిన టీడీపీ**
- **అధికారపార్టీ ఆదేశాలే పరమావధిగా ఎన్నికల నిబంధనల్ని తుంగలో తొక్కి ఓట్ల అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషనర్ చెప్పారు.**
- **ప్రతి అధికారి..బీ.ఎల్.వో...జిల్లా కలెక్టర్ సహా ఎవరిని వదలకుండా అందరికీ మెమోలు ఇస్తామని కమిషనర్ స్పష్టమైన హామీ ఇచ్చారు.**
- **అచ్చెన్నాయుడు**

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**
అమరావతి: " రాష్ట్రప్రభుత్వ వైఖరి, ముఖ్యమంత్రి తీరు దొంగే దొంగ అన్న తీరుగా ఉంది. ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడటం.. దొంగఓట్లు సృష్టించడం... అర్హుల ఓట్లు తీసేయడం చేస్తున్నారు. ఈ వ్యవహారాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడానికి తాము వస్తున్నామని తెలిసి, నేడు హడావుడిగా వైసీపీనేతలు.. మంత్రులు ఏపీ ఎన్నికల కమిషనర్ని కలిసి, టీడీపీపై ఫిర్యాదు చేశారు. తప్పు చేస్తున్నది జగన్ రెడ్డి నాయకత్వంలోని వైసీపీనేతలు.. ప్రభుత్వం. కానీ నిందలే మో టీడీపీపై వేస్తున్నారు.

**ఓటమి ఖాయమని తెలిసే జగన్ రెడ్డి, వైసీపీ బరితెగించి ఓట్ల అక్రమాలకు పాల్పడుతున్నాయి**
రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా జగన్ రెడ్డి, అతని పార్టీ చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని వారికి అర్థమైంది. అందుకే బరితెగించి మరీ రాష్ట్రవ్యాప్తం గా తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లతోపాటు, అర్హుల ఓట్లు కూడా తొలగి స్తున్నారు. ప్రభుత్వ కుట్రలకు కొందరు అధికారులు వత్తాసు పలుకుతున్నారు. 8 జిల్లాల కలెక్టర్లు అయితే వైసీపీ కార్యకర్తలకంటే దారుణంగా పనిచేస్తూ, పాలకుల కుట్రలు.. కుయుక్తులకు సహకరిస్తున్నారు. వారందరూ తప్పకుండా శిక్షింపబడ తారని హెచ్చరిస్తున్నాం. శ్రీకాకుళం, కోనసీమ, గుంటూరు, బాపట్ల, నెల్లూరు, అనంతపురం, అన్నమయ్య, తిరుపతి జిల్లాల కలెక్టర్లు పూర్తిగా సరెండర్ అయ్యారు. వారి పనితీరుపై జరుగుతున్న పరిణమాలపై రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కు ఆధారాలతో సహా ఫిర్యాదు చేశాం. కిందిస్థాయి అధికారులు ..కొంద రు కలెక్టర్లు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను బుట్టదాఖలు చేస్తున్నారని ఎన్నికల ప్రధానాధికారికి తెలియచేశాం. ఫామ్-6, ఫామ్-7, ఫామ్-8 సహా, నకిలీ ఓట్ల తొలగింపు, ఇతర టీడీపీ దరఖాస్తులపై ఎలాంటి చర్యలు లేవు. అవన్నీ కలిపి దాదాపు రాష్ట్రంలో 11 లక్షల వరకు ఉన్నాయి. వాటన్నింటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎన్నికల కమిషనర్ ని కోరాం.

**పరిధిదాటి అధికారపార్టీ కోసం పనిచేస్తున్న అధికారులు..** నియోజకవర్గాల వారీగా జరుగుతున్న ఓట్ల అక్రమాలను ఆధారాలతోసహా ఎన్నికల కమిషనర్ కు తెలియచేశాం. రాప్తాడు నియోజకవర్గంలో 20వేల బోగస్ ఓట్లు ఉన్నాయని, తక్షణమే వాటిని తొలగించాలని మా పార్టీ ఇన్ ఛార్జ్, మాజీ మంత్రి పరిటాల సునీత చేసిన ఫిర్యాదు ను అనంతపురం జిల్లా కలెక్టర్ పట్టించుకోవడంలేదు. ఫామ్-7 దరఖాస్తులు పెట్టు కోండి.. విచారణ జరిపించి తీసేస్తామని కలెక్టర్ చెబుతున్నారు. అదే అధికారులు వైసీపీ నేతలు చెప్పిన వెంటనే టీడీపీవారి ఓట్లతో పాటు..ఇతరుల ఓట్లు కూడా వెంటనే తొలగిస్తున్నారు. ఉరవకొండ నియోజకవర్గంలో స్థానిక వైసీపీ ఇన్ ఛార్జ్ చెప్పిన వెంటనే అక్కడి కలెక్టర్ హుటాహుటిన 10వేల టీడీపీ సానుభూతిపరుల ఓట్లు తొలగించడానికి సిద్ధమయ్యాడు. అనంతపురం కలెక్టర్ రాప్తాడులో ఒకరకం గా.. ఉరవకొండలో మరోరకంగా వ్యవహరించడం ముమ్మాటికీ అధికారపార్టీకి ఊడిగం చేయడమే. చంద్రగిరి నియోజకవర్గంలో దాదాపుగా 20వేల ఓట్లు తొలగించారు. అక్కడి టీడీపీ ఇన్ ఛార్జ్ పులివర్తి నాని.. వారి సతీమణి ఎందరు అధికారులకు ఫిర్యాదు చేసినా స్థానిక యంత్రాంగం స్పందించలేదు.

దేశంలో ఎక్కడా లేని విధంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నియోజకవర్గమైన చంద్రగిరి లో 79 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు, 59 పోలింగ్ స్టేషన్ల మార్పిడిని ఇష్టానుసారం చేసేశారు. పోలింగ్ స్టేషన్ల మార్పు..కొత్తవి ఏర్పాటు చేయడమనేది ఎన్నికల నిబంధనల ప్రకారమే జరగాలి. రాజకీయ పార్టీల్ని సంప్రదించాలి. కానీ అక్కడ అలా జరగలేదు. ఈ అంశంపై కూడా గతంలోనే ఫిర్యాదు చేశాం. పర్చూరు నియోజకవర్గంలో ఒక వ్యక్తే గంపగుత్తగా ఫామ్-7లు అప్ లోడ్ చేస్తున్నాడు. ఇలాంటి ఘటనలు రాష్ట్రంలో వైసీపీప్రభుత్వంలో నిత్యం జరుగుతూనే ఉన్నాయి. ఉరవకొండ.. చంద్రగిరి.. పర్చూరు.. విజయవాడ సెంట్రల్..రాప్తాడు...కాకినాడ సిటీ.. గుంటూరు వెస్ట్.. మచిలీపట్నం.. గురజాల..మాచర్ల.. విశాఖపట్నం దక్షి ణం, తిరుపతి నియోజకవర్గాల్లో జరుగుతున్న ఓట్ల అవకతవకలపై ఆధా రాలతో సహా ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేశాం. ప్రధానంగా ఈ 17 నియోజకవర్గాల పై దృష్టి పెట్టి, తప్పుచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరాం.

**నిబంధనలకు విరుద్ధంగా పనిచేసే ప్రతి అధికారి.. బీ.ఎల్.వో.. కలెక్టర్ కు మెమోలు ఇస్తామన్నారు**
ఈరోజు నుంచి ఫామ్-6, ఫామ్-7, డూప్లికేషన్స్, మైగ్రేషన్స్ వంటి వాటికి సంబంధించి నోటీసుల ఇవ్వకుండా ఇష్టమొచ్చినట్టు చేస్తే దానికి బీ.ఎల్.వోలే బాధ్యులు అవుతారంటూ సాయంత్రానికి అన్ని జిల్లాల కలెక్టర్లకు సమాచారం ఇస్తామని ఎన్నికల కమిషనర్ చెప్పారు. వైసీపీ వాళ్లు చెప్పినట్టు చేసే ప్రతి బీ.ఎల్.వో, ప్రతి కలెక్టర్,ఇతర అధికారులకు మెమోలు ఇస్తామన్నారు. తెలుగు దేశం పార్టీ కూడా ఇకనుంచి తప్పుచేసే కలెక్టర్లు..ఇతర అధికారులు.. బీ.ఎల్.వో లపై కఠినంగా వ్యవహరిస్తుంది. త్వరలో రాష్ట్రానికి రానున్న కేంద్ర ఎన్నికల బృందానికి కూడా ఆధారాలతో సహా అన్ని అంశాలపై ఫిర్యాదు చేస్తాం." అని అచ్చెన్నాయుడు తెలిపారు.

**వైసీపీ ఏజెంట్లుగా పనిచేస్తున్న 8 మంది కలెక్టర్లపై కేంద్ర ఎన్నికల బృందానికి ఫిర్యాదు చేస్తాం : బొండా ఉమామహేశ్వరరావు (టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు)**
" రాష్ట్రంలో జరుగుతున్న ఓట్ల అక్రమాలపై ఏపీ ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేశాం. గతంలో టీడీపీ కేంద్ర ఎన్నికల సంఘానికి కూడా ఫిర్యాదు చేసింది. దానికి సంబంధించి వచ్చేనెల 10వ తేదీన కేంద్ర ఎన్నికల బృందం రాష్ట్రంలో పర్యటించి, తాము చేసిన ఫిర్యాదులపై విచారణ చేపట్టనుంది. 8 మంది కలెక్టర్లపై కూడా తాము కేంద్ర ఎన్నికల బృందానికి ఫిర్యాదు చేస్తాం. ఎన్నికల నిబంధనలకు విరు ద్ధంగా తాడేపల్లి ఆదేశాలతో పనిచేసే ప్రతి కలెక్టర్.. ఇతర అధికారులు.. బీఎల్ వోలు ఎవరూ చేసిన తప్పుల నుంచి తప్పించుకోలేరు. మరో మూడునెలల్లో జగన్ రెడ్డి రాష్ట్రం విడిచిపోవడం.. అతని ప్రభుత్వం బంగాళాఖాతంలో కలవడం ఖాయం. ఈ విషయం గ్రహించి.. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న 8 జిల్లాల కలెక్టర్లు, ఇతర అధికారులు వారి పనితీరు మార్చుకుంటే మంచిదని సూచిస్తున్నాం. వారిపై చర్యలు తీసుకునేవరకు టీడీపీ వదిలిపెట్టదు. అవసరమై తే న్యాయపోరాటం చేసైనా సరే తప్పుడు అధికారుల్ని శిక్షించే తీరుతాం." అని బొండా ఉ మా హెచ్చరించారు.

**అనంతపురం జిల్లాలో జరుగుతున్న ఓట్ల అక్రమాలపై ఎన్నికల కమిషనరే నివ్వెరపోయారు : పయ్యావుల కేశవ్ (పీఏసీ ఛైర్మన్, టీడీపీ శాసనసభ్యులు)**

" అనంతపురం జిల్లా కలెక్టర్ నియోజకవర్గానికో విధంగా నిబంధనలు మారుస్తు న్నారు. ఉ రవకొండ నియోజకవర్గంలో జరుగుతున్న ఓట్ల అక్రమాల గురించి చెప్పగానే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కూడా నివ్వెరపోయారు. ఎన్నికల సంఘం పకడ్బందీగా రూపొందించిన విధానాలను కొందరు అధికారులు అధికారపార్టీ నేతలకు అనుకూలంగా మార్చేస్తున్నారు.కొత్తగా ఓటు పొందాలనుకునే వారు దరఖాస్తు చేసుకునే ఫామ్-6 ను రెండు రకాలుగా ప్రాసెస్ చేయవచ్చు. బీ.ఎల్.వో లకు ఇవ్వడం.. ఆన్ లైన్లో దరఖాస్తు చేయడం. కానీ వైసీపీనేతలు ఉ రవకొండ నియోజకవర్గంలో భారీస్థాయిలో ఫామ్-6 దరఖాస్తులు ఆన్ లైన్లో నమోదు చేయించారు. వాటిని పరిశీలించిన ఏ.ఈ.ఆర్.వోలు.. స్థానిక బీ.ఎల్.వోలకు పంపించాలి. అప్పుడు బీ.ఎల్.వోలు ఇంటింటికీ తిరిగి దరఖాస్తుల్లోని నిజానిజాలు పరిశీలించి పూర్తి సమాచారాన్ని తిరిగి ఏ.ఈ.ఆర్.వోలకు పంపిస్తే, వారు వాస్తవా లు తెలుసుకొని ఆ దరఖాస్తుల్ని తిరిగి ఈ.ర్.వోలకు పంపిస్తారు. ఈ.ఆర్.వోలు ఓకే అంటే ఓటర్ లిస్టులో కొత్త ఓటర్ల వివరాలు నమోదు అవుతాయి.

**వైసీపీ నేతలు తమకు పంపిన ఫామ్ -6 దరఖాస్తుల్ని ఎమ్మార్వోలు నేరుగా ఈ.ఆర్.వోలకు పంపిస్తున్నారు**
కానీ ఉరవకొండలో ఇందుకు విరుద్ధంగా జరుగుతోంది. వైసీపీనేతలు ఆన్ లైన్లో ఫామ్-6 దరఖాస్తులు అప్ లోడ్ చేసి, వాటి వివరాల్ని నేరుగా ఎమ్మార్వోలకు తెలియచేస్తారు. వైసీపీనేతలు ఆన్ లైన్లో అప్ లోడ్ చేయగానే.. ఎమ్మార్వోలు నేరుగా ఈ.ఆర్.వోకు పంపిస్తున్నారు. దాంతో ఈ.ఆర్.వో నేరుగా ఎమ్మార్వోలు పంపించారు కదా అని ఓటర్ జాబితాలో వివరాలు అప్ లోడ్ చేస్తున్నారు. కింద బీ.ఎల్.వోల వెరిఫికేషన్ లేకుండానే ఇదంతా జరిగిపోతోంది. వైసీపీనేతల ఆదేశాలతో పగలు పనిచేయని తహసీల్దార్లు దొంగఓట్లు నమోదు చేయడానికి మూడురోజులు ఏకబిగిన రాత్రిళ్లు పనిచేశారు. ఇదంతా ఎన్నికల కమిషనర్ కు చెబితే, ఆయన కూడా అవాక్కయ్యారు. ఎమ్మార్వో కార్యాలయాల్లోని కంప్యూటర్ ఆపరేటర్లు ఔట్ సోర్సింగ్ సిబ్బంది. వారిద్వారానే చాలా తతంగం నడుస్తోంది. కానీ దొంగలు దొరక్కుండా తప్పించుకోలేరు. అసలు దరఖాస్తు ఎవరికి ఎన్ని గంటలకు వచ్చింది.. ఎవరి నుంచి ఏ సమయానికి ఇతరులకు వెళ్లిందనేది తెలు స్తుంది. డిజిటల్ ఫుట్ ప్రింట్ లో వారు చేసే తప్పులన్నీ కనిపిస్తాయి. ఉ రవకొండ లో ఇలా జరిగిన ఓట్ల అక్రమాలు ఎన్ని అనేది ఇంకా తమకే తెలియదు. ఓటర్ల జాబితాలోని తప్పులపై మాజీ ఎమ్మెల్యే ఫిర్యాదు చేస్తే ఆ వ్యవహారం అంతా రహస్యమన్నట్టు అధికారులు వ్యవహరిస్తున్నారు. ఒకవైపు ఇంటింటి సర్వే జరుగుతుండగానే వారంలోనే రాజకీయ పార్టీలు.. బీ.ఎల్.ఏలకు చెప్పకుం డానే నేరుగా పై అధికారులకు పంపిస్తున్నారు. ఈ వ్యవహారంపై స్థానిక అధికారు కు తాము 5 లేఖలు రాసినా ఆయన నుంచి స్పందనలేదు. ఇంటింటి సర్వే ముగియగానే నేరుగా వివరాలను ఎన్నికల సంఘానికి పంపించారు.

తప్పుచేసే కలెక్టర్లు.. ఇతర అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎన్నికల కమిషనర్ స్పష్టమైన హామీ ఇచ్చాకే బయటకు వచ్చాం. ఇదలా ఉంటే.. మరోపక్క సీక్రెట్ సర్వేలు చేస్తున్నారు. ఈ సర్వేలపై కూడా ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేశాం. ఉరవకొండలో మొదటిసారి 6,604 ఓట్లు తొలగించారని తాము చేసిన ఫిర్యాదుపై ఇద్దరు ఈ.ఆర్.వోలను సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేసి 5 నెలలు అవుతున్నా.. జిల్లాకలెక్టర్ సదరు అధికారులకు ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు. ఈ విషయంపై కూడా ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేశాం. అధికారులపై చర్యలు తీసుకోనివారు కూడా బాధ్యులు అవుతార ని ఆయన చెప్పారు. అవసరమైతే తానే స్వయంగా సమస్యను పరిష్కరిస్తానని చెప్పారు. ఇలా అనేక సమస్యలు ఉన్నాయి. నేడు తమ సమస్యలు.. ఫిర్యాదుల పై రాష్ట్ర ఎన్నికల సంఘం స్పందించేలా చేయాలని, అవసరమైతే రాత్రంతా ఇక్కడే కూర్చోవాలనే కృతనిశ్చయంతోనే వచ్చాం. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తమ విజ్ఞప్తులపై గట్టిగా స్పందించారు. వెంటనే చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చాకే బయటకు వచ్చాం. ఏపీ ఎన్నికల సంఘం గతంలో అధికారులు.. బీ.ఎల్.వోలకు ఇచ్చిన డిక్లరేషన్... దానిలోని నిబంధనలు వారికి వర్తిస్తాయని కమిషనర్ చెప్పారు. తప్పులుచేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేసేవారికి కచ్చి తంగా మెమోలు ఇస్తామని కూడా చెప్పారు. ఇప్పటికిప్పుడు కాకున్నా ఎప్పుడో ఒకరోజు తప్పులు చేసే వారికి శిక్ష తప్పదు. ఎన్నికల కమిషనర్ని నేడు తాము ఒకటే అడిగాం. రాజకీయ నేతలమైన మేం ప్రజలపక్షాన పోరాడాలా..లేక ఓటర్ల జాబితా లో జరుగుతున్న అవకతవకలపై పోరాడాలా అని ప్రశ్నించాం. ఆయన మాకు స్పష్టమైన హామీ ఇచ్చాకే బయటకు వచ్చాం." అని పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు.

# మౌలిక వసతుల ఆధునీకరణ ప్రారంభం

- **జ్యుయలరీ పార్క్ లో మౌలిక వసతుల ఆధునీకరణ ప్రారంభం, వీరపనేని గూడెంలో ఇండస్ట్రియల్ పార్క్ మౌలిక వసతుల ఫేజ్ 3 పనులకు శంకుస్థాపన శిలాఫలకాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**
- **కృష్ణాజిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి పరిచేందుకు అన్ని విధాల కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు.**

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**
మచిలీపట్నం :కృష్ణాజిల్లాలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (ఏపీఐఐసీ) ఆధ్వర్యంలో రూ.8.17 కోట్ల వ్యయంతో (భారత ప్రభుత్వం 5.07 కోట్లు, ఏపీఐఐసీ 3.10 కోట్లు) మచిలీపట్నం మండలం పోతేపల్లి గ్రామంలో జ్యూయలరీ పార్క్ లో మౌలిక వసతులు ఆధునీకరణ పనులు ప్రారంభోత్సవం, గన్నవరం మండలం వీరపనేనిగూడెం గ్రామంలో రు.14.70 కోట్ల వ్యయంతో (భారత ప్రభుత్వం రు.10.29 కోట్లు, ఏపీఐఐసీ 4.41 కోట్లు) ఇండస్ట్రియల్ పార్క్ ఫేజ్ 3 మౌలిక వసతుల అభివృద్ధి పనుల శంకుస్థాపన రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ గా నిర్వహించగా, ఈ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన శిలాఫలకాలు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ ఛైర్మన్ ఎమ్మెస్ నాగిరెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ జన్ను రాఘవరావు, డి ఆర్ ఓ పెద్ది రోజా, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సీతారాం, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ఆర్. వెంకట్రావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ షేక్ సిలార్ దాదా, జువెలరీ పార్క్ ప్రతినిధులు జితేంద్ర తదితరులు పాల్గొన్నారు

rajadhanivartalu.com
9440662699

Buy 2 bedroom 2 bath apartment in Mangalagiri at just INR 35 lakhs. call for more information - 9440662699









S RICE TRADERS
Vijayawada
9849741984

# RAJADHNI CLASSFIED Ad. Call
## 9440662699, www.rajadhanivartalu.com

- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ , మంగళగిరి 08645-230101

- ఎయిమ్స్ హాస్పిటల్
మంగళగిరి
94930657

- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ
నీరుకొండ
0863-2429299

- విట్ యూనివర్సిటీ, ఏపీ
ఐనవోలు
0863-2370444

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ,
గుంటూరు
0863-2119726

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
డా.యంఎ. రెహమాన్
విజయవాడ
0866-2475087

- చింతలూరు ఆయుర్వేదం
డాక్టర్ డి.విశ్వనాథ్
9032990138

- డా. రహీమ్ బాషా
హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్
మందడం
87902 27564

- శాస్త్రి బామ్ ఆయిల్
మంగళగిరి
7999959999

- రవికాంత్
ఐటీ కన్సల్టింగ్
9908188454

- వీడియో షూటింగ్
హరీష్
9666643567

- యాన్ఆర్ఐ ఇన్సూరెన్స్
నవీన్
6305479394

- గాలిసా రియల్ ఎస్టేట్
అమరావతి
7288851163

- మధు గ్రాఫిక్స్ డిజైనర్
హైదరాబాద్
6303728907

- ఈకామర్స్ కన్సల్టింగ్
నవీన్
9008640610

- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్
9394139239
8143444459

- ఎల్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్
మంగళగిరి
0866-2466675

- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ
మంగళగిరి
040-40038590

- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్
తాడేపల్లి
8004252422

- చైతన్య జి.జి బ్యాంక్
రాయపూడి
గుంటూరు జిల్లా
08645-244266

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం
0866-2452129

- ఏపీ యన్ ఆర్ టి హెల్ప్ లైన్
తాడేపల్లి
0863-2340678

- యూ యస్ ఎ
స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్
001-2489965595

- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్
మంగళగిరి
9959308664

- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్
మంగళగిరి
08645-234002

- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు
మంగళగిరి
789998999

- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి
దినూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్
08645-275239

- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్
మంగళగిరి
994860855

- డిజిటల్ ఎక్సపోనెంట్స్, కిషోర్
7793903754
digitalexponents.in

- నాని స్వీట్స్
మంగళగిరి
8374220220
9989229799

- అయ్యూబ్ బిర్యానీ హౌస్
ఇబ్రహీంపట్నం
9502727306

- ఇమ్మానుయేల్ చర్చ్
ఐనవోలు
9866777439

- రామయ్య చారిటబుల్ ట్రస్ట్
ప్రెసిడెంట్ చి.రమేష్
మంగళగిరి
0863-999999

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికి పాస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్)
ఫోన్: 9100669324

- జానీ మ్యారేజ్ లింక్స్
విజయవాడ
985394613

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం
0891-2763332

- జ్ఞానందం
ఐనవోలు చర్చ్
8790878542

- Centuriaon University
Rollavaka , AP
9840015963

- NOVOTEL
VIJAYAWADA
0866-6688999

- Crystal Constructions
GAted Community, NRI Hospital Road, Srinivasam Apartment,
Mangalagiri
9440662699

- అరవింద స్కూల్
వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్
మంగళగిరి
08645-246878

- SPRITS Colleges
Kadapa
9848664650

- Sri Venkateswara panbrokers
Guntur
0863-2228628

- Bismilla Biryani Point
Tadepalli
6300096288

- VIVA School
Nambur
0866 668 8999

- K. Satyanarayana Murthy
Advocate
High Court of AP
9849332679

- Adarsha Educational Society
Visakhapatnam
0891-287 4605

- Sri Sivanath Ayurvedic Clinic
Vijayawada
09440 162256

- Khaleel Bhai Family Restaurent
Guntur
855087555

- Hotel Ilapuram
Vijayawada
0866-2575251

- IVY Overseas
Vijayawada
73375 55680

- AICA Events
9133133688

- Lemontree Premier
Vijayawada
0866-6919999

- Manipal Hospitals
Vijayawada
0866-2469700

- Christian Rights Protection Service of India
Vijayawada
79897 88645

- REDEFINE HR
CHENNAI
9440 63553

- Eurekha Child
An AID India Initiative
Chennai
89398 20480

- Rushad Opticals
Mangalagiri
99667 87654

- Madeena Trading Company
Vijayawada
9000628426

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237;
Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founder: Hussain Khan